# రాజు యొద్దనుండి ఆహ్వానము!

## మత్తయి 22:1-14, పరిశీలన

ఎవరో తలుపు తట్టినట్లు ఊహించు. నీవు తలుపు తెరిచినప్పుడు, అధికారిలా కన్పించే ఒక వ్యక్తి తలుపునొద్ద నిలిచి, "నేను దీన్ని నీకు యివ్వడానికి ఢిల్లీ నుండి వచ్చానన్నాడనుకో," అతడు నీకు కవరు చేతికి అందించాడు. లోపల ప్రధానమంత్రి యొద్ద నుండి ఒక ఆహ్వానం వచ్చింది "నీకొరకు వాహనం వేచియుంది. త్వరగా సిద్ధపడు, నేను నిన్ను విమానాశ్రయానికి తీసికొని పోతాను, అక్కడ ప్రధాని పంపిన విమానం నీకొరకు వేచి యుంది."[1] అని వచ్చిన ఆఫీసరు అన్నాడనుకో, అది ఎంతో ఉత్సాహాన్నీ చెప్పలేని ఆనందాన్నీ యిస్తుంది: కాని విశ్వాన్ని ఏలే రాజుయొద్ద నుండి ఆహ్వానం అనేది, దానికంటే మరి ఎంతో ఎక్కువైన ఆనందాన్ని ప్రసాదించాలి!

మన లేఖన భాగము మత్తయి 22:1–14. సెట్టింగ్ ప్రభువు పరిచర్యలో చివరివారం మంగళవారం జరిగిన సంభవాలు, "ప్రశ్నల మహా దినం." క్రీస్తు దేవాలయంలో బోధిస్తున్నారు. సన్‌హెడ్రిన్ వారి ప్రతినిధులు ఆయన్ను ఎదుర్కొన్నారు, "–ఏ అధికారమువలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు?" అని వారడిగారు (మత్తయి 21:23). ఆయన జవాబులో భాగంగా, తన శత్రువుల పాపస్వభావాన్ని ఎత్తి చూపుతూ మూడు ఉపమానాలు చెప్పారు. మొదటిది, యిద్దరు కుమారుల ఉపమానం, రెండవది దుష్టులైన కౌలుదారులు, మూడవది, రాజకుమారుని పెండ్లి విందు. ఇది, కొన్ని వారాలకు ముందు ప్రభువు చెప్పిన ఉపమానాన్ని పోలి ఉంది (లూకా 14) కాని చాల వివరాలు వ్యత్యాసంగా ఉన్నాయి. ఇది ప్రత్యేకమైనది ఎందుకంటె రెండు ఉపమానాలు ఒక దానిలో కుదించబడ్డాయి.[2] రెండవ ఉపమానాన్ని "పెండ్లి వస్త్రాన్ని గూర్చిన ఉపమానమని" పిలువవచ్చు.

నేను ఈ ప్రసంగాన్ని "రాజు యొద్ద నుండి ఆహ్వానము!" అనే వైపుకు వంచుతున్నాను. ఈ ఆహ్వానాన్ని గూర్చిన మూడు సంగతులను మన లేఖన భాగంలో నుండి పైకి తీస్తున్నాను.

### అది ఆనందించటానికైన ఆహ్వానం (వ. 1-3)

**ఉపమానం**

ఈ లేఖన భాగము ఈ క్రింది మాటలతో ఆరంభమౌతుంది: "యేసు వారికుత్తర మిచ్చుచు తిరిగి ఉపమాన రీతిగా ఇట్లనెను, పరలోక రాజ్యము, తన కుమారునికి

పెండ్లి విందు[3] చేసిన యొక రాజుని పోలియున్నది" (1, 2 వచనాలు). ఉపమానంలోని రాజు దేవునికి ప్రతిగా సూచింపబడ్డాడు. కథ ప్రారంభంలో, రాజు "ఆ పెండ్లి విందుకు పిలువబడిన వారిని రప్పించుటకు అతడు తన దాసులను[4] పంపాడు" (3 వ.).

**పాయింటు**

మొదట ఆహ్వానం యొక్క స్వభావాన్ని గమనించు: అది వివాహపు విందుకు ఆహ్వానం, ఒక ఉత్సవ సమయం. పాత నిబంధనలో, వివాహము మరియు విందు అనేవి రాబోయే మెస్సీయ యుగము – అంటే క్రైస్తవ్యానికి సూచనగా వినియోగించబడేది.[5] క్రొత్త నిబంధనలో కూడా ఈ రూపాలు ఉపయోగింపబడుతూనే ఉన్నాయి.[6] సంఘము క్రీస్తుకు పెండ్లి కుమార్తె (ఎఫెసీ. 5:23–27, 31, 32; 2 కొరింథీ. 11:2 కూడా చూడు).[7] ఒక విధంగా "పెండ్లి విందు" యిప్పటికే ఆరంభమయ్యింది,[8] అది నిత్యత్వం లోనికి కొనసాగించబడుతుంది. ప్రకటనలో, దేవుని ప్రజల విజయం కొనియాడబడింది: "– గొఱ్ఱెపిల్ల పెండ్లివిందుకు పిలువబడినవారు ధన్యు(లు)" (19:9ఎ).

ఈ రూపచిత్రం నుండి, క్రైస్తవ జీవితంలో యిమిడియున్న సంతోషము, ధన్యత అనేవాటిచేత మనము ఒప్పింపబడవలసి యుంటుంది. అవును, క్రైస్తవుడైయుండడంలో కొన్ని గంభీరమైన విషయాలున్నాయి. రాజ్యాన్ని ద్రాక్షతోటలో పనిచేయడంగాను, పొలములో శ్రమించుటగాను పోల్చే ఉపమానాలు కూడా ఉన్నాయి, కాని క్రైస్తవ్యమంటే అంతేకాదు.[9] అడుగున నిలిచియున్న ఆనందం అందులో ఉంది.

విషాధకరమైన విషయమేమంటే, క్రైస్తవులు ఎల్లవేళ్లలా దీన్ని గ్రహించినవారు కారు. నాల్గవ శతాబ్దానికి ముందు వ్రాయబడిన ఒక ఉత్తరం క్రీస్తు యొక్క భౌతిక వర్ణన నివ్వడానికి సూచింపబడింది. తక్కిన విషయములలో, ప్రభువు "నవ్వినట్టు ఎన్నడే కన్పించ లేదు, తరచుగా ఏడ్చుతున్నట్టు" కన్పించాడని అది చెప్పింది.[10] వాస్తవానికి, ఆ వర్ణనకు ఏ ఆధారము లేదు.[11] కాని, "యేసును వర్ణించడానికి వ్రాయబడిన తొలి వర్ణన అయినందున, తరువాత తరములోని కళ, శిల్పము అనే వాటిమీద తీరని ప్రభావం కనుపరచినదై, నేటికి ఎన్నడే నవ్వని మనిషిగా యేసు తరచుగా చిత్రించ బడతారు."[12]

క్రైస్తవ జీవితంలో ఎక్కువ సంతోషము కన్పించదని క్రీస్తును వెంబడించుతున్నట్టు చెప్పుకునే వారు తరచుగా తమ నమ్మికను ప్రదర్శిస్తారు. పిల్లల ఆట వస్తువులను "శరీరక్రియలుగా" ప్యూరిటన్స్ అభివర్ణించారు. జాన్ వెస్లీ పిల్లలకు బోర్డింగ్ స్కూలు ప్రారంభించినప్పుడు, చలికాలంలోను, వేసవికాలంలోను, పిల్లలను, ఉదయం నాలుగు గంటలకే లేపేవాడు. అతని స్కూలుకు విరామ సమయాలు గాని, సెలవు దినాలు గాని ఉండేవి కావు, ఏ విధమైన ఆటనుకూడ ఆడనిచ్చేవాడు కాడు.

తీరని ఈ చీకటి పరిస్థితికి భిన్నంగా, "ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" అని పౌలు రాశాడు (ఫిలిప్పీ. 4:4). మరోసారి, వివాహపు విందుకొరకైన పిలుపు సంతోషముకొరకైన పిలుపైయున్నదని అంటున్నా.

ఇది వాస్తవమైయుండగా, రెండు సత్యాలను మనం ఆలోచనచేద్దాం. (1) మనము రాజుగారి ఆహ్వానాన్ని నిరాకరించినట్టయితే, మనము రాజునే నిరాకరించినట్టౌతుంది.

వారు వెలుపలికి నెట్టివేయ బడుట మాత్రమే గాక. వారు ఆ వివాహపు విందు సంతోషాన్ని కూడా పోగొట్టుకుంటారు. (2) మనం ఆహ్వానాన్ని అంగీకరించామంటే, సంతోషంగా ఉండడానికి ప్రయాసపడాలి. తన వివాహపు విందులో దుఃఖముఖాలతో ఉన్న అతిథులను రాజు కోరడం లేదు.

## అది జవాబు కోరే ఆహ్వానమైయుంది
## (3-10, 14 వచనాలు)

**ఉపమానము**

తిరిగి కథవద్దకు వద్దాం, "ఆ పెండ్లి విందుకు పిలువబడిన వారిని రప్పించుటకు అతడు తన దాసులను" పంపాడు (3ఎ వ.). లేఖనంలో రెండు ఆహ్వానాలున్నట్టు సూచింపబడింది: ఒక వ్యక్తి విందుకు రమ్మని ముందుగా ఆహ్వానించబడ్డాడు. తరువాత, విందు సిద్ధమైయున్నప్పుడు, ఆహ్వానింపబడిన ఆ అతిథులను పిలువ యజమానుడు తిరిగి తన దాసులను పంపాడు.[13]

ఆహ్వానించబడినవారు ఇశ్రాయేలీయులుగా సూచింపబడ్డారు.[14] మెస్సీయ విందుకు సంబంధించి ప్రవక్తలచే వారు "ఆహ్వానించబడ్డారు." రెండవ ఆహ్వానాన్ని గూర్చి ఉపమానం పలుకుతుందనే వాస్తవం, యూదులు తొలి ఆహ్వానాన్ని; అంగీకరించినట్టు గుప్తంచేస్తుంది. అంటే, వచ్చే మెస్సీయ రాజ్యమనే భావనకు వారు ముందుగా అంగీకరించారన్న మాట.

విందు సిద్ధంగా ఉందని ఆహ్వానితులు పిలువబడగా, "వారు రానొల్లక పోయిరి" (3బి వ.). ఆ విధంగా వారు తమ మొండి, తిరుగుబాటు స్వభావాన్ని కనుపరచారు. అయినా, రాజు వారికి మరొక అవకాశం యివ్వడానికి యిష్టపడ్డాడు. "మొదటి వర్తమానికుల సందేశం వారు గ్రహించియుండకపోవచ్చు. వారికి మరో తరుణం యిస్తాను" అని అతడు తలంచియుండవచ్చు, అందువలన ...

> అతడు – ఇదిగో నా విందు సిద్ధపరచియున్నాను; ఎద్దులును క్రొవ్విన పశువులను వధింపబడినవి; అంతయు సిద్ధముగా ఉన్నది; పెండ్లి విందుకు రండని పిలువబడినవారితో చెప్పుడని వేరే దాసులను పంపెను (4 వ.).

లూకా 14 ఉపమానంలో, ఈ సమయంలో, ఆహ్వానించబడిన అతిథులు సాకులు చెప్పనారంభించారు. ఈ ఉపమానములోనైతే, ఆహ్వానితులు పిలుపును అలక్ష్యం చేశారు: "వారు లక్ష్యము చేయక," (5బి వ.) యున్నారు, వారి అక్కర లేని పరిస్థితిని ఆది భాష సూచిస్తుంది. అదే గ్రీకు పదం హెబ్రీ. 2:3లో "నిర్లక్ష్యము" అని తర్జుమా చేయబడింది. ఆ అవకాశము యొక్క విలువను ఆహ్వానితులు అభినందించలేక పోయారు. "వారు దానిని తేలికగా తీసికున్నారని" KJV అంది.

రాజు రెండంతల అవమానాన్ని పొందాడు. కొందరు యితర విషయములలో ఎక్కువగా నిమగ్నులగుటవలన అవమానించారు. "ఒకడు తన పొలమునకును మరియొకడు తన వర్తకమునకును వెళ్లిరి" (5బి వ.). ఇవి చెడ్డక్రియలేమి కాదు; కాని

రాజు యొక్క ఆహ్వానం వాటియంత ముఖ్యమైనదిగా వారు భావించలేదు, అంతే. విలియం బార్కలే యిలా రాశాడు,

> నిత్యత్వపు సంగతులు మరచునంతగా ఒక మనుష్యుడు ఆ కాలానికి సంబంధించిన పరుగులలో తీరికలేక యుండడం బహు సులభం. అదృశ్యమైనవాటిని మరచునంతగా దృశ్యమైన కార్యకలాపాలతో ఒకడు తొందర కలిగియుండవచ్చు, క్రీస్తు యొక్క మెల్లని స్వరముయొక్క ఆహ్వానాన్ని వినజాలనంతగా లోకము విడువక చెప్పుకొను వాటిని వింటూ ఉండవచ్చు. ఆ జీవితపు ఉపద్రవమేమంటే అతి శ్రేష్ఠమైన వాటిని, తరచుగా రెండవ రకపు శ్రేష్ఠమైనవి మూసివేస్తాయి, తమలో మంచివైనవే సర్వోత్కృష్టమైన వాటిని మూసి వేస్తాయి.[15]

ఇతరులు రాజును ఆగ్రహంతో అవమానపరచారు "తక్కినవారు అతని దాసులను పట్టుకొని అవమానపరచి చంపిరి" (6 వ.). యూదులు ప్రవక్తలకు చేసినది, తరువాత వారు అపొస్తలులకు చేయబోవునది ముందు సూచింపబడినట్టుంది. కొందరు పిలుపును నిర్లక్ష్యం చేశారు. మరికొందరు పిలుపును వ్యతిరేకించారు – రెండు సందర్భాల్లోను తేలిన ఫలితార్థమదే.

మా ప్రాంతంలో, అప్పుడప్పుడు రెండవ రకమైన వ్యక్తులను మేము ఎదుర్కొంటాం; కాని మొదటి రకం సర్వసాధారణం. అనేక, అనేకమంది బహుగా విరామం లేకుండా ఉంటారు. రాజు యొక్క ఆహ్వానమునందు అభిలాష చూపలేనంతగా అనేక విషయములో చిక్కుబడియుంటారు.

రాజు సేవకులకు ఏమి జరిగిందో, యింకో విధంగా రాజుకు కూడా అదే జరిగినట్టు లెక్కౌతుంది.[16] గనుక, జరిగినదాన్ని గూర్చి రాజు విన్నప్పుడు ఆయన "కోపపడి" (7ఎ వ.) దేవుడు ఉపకారియైయుండే మాట వాస్తవమే గాని, ఆయనకు కోపం కూడా వస్తుంది. దేవునికి కోపం వచ్చినప్పుడు వెనుకకు తగ్గు!

రాజు "తన దండ్లను పంపి, ఆ నరహంతకులను సంహరించి, వారి పట్టణము తగల బెట్టించెను" (7బి వ.). ఈ సందర్భంలో, క్రీ.శ.70లో రోమా సైన్యంచే యెరూషలేము నాశనము చేయబడినదాన్ని యిది సూచిస్తూ ఉండవచ్చు.

ఏదియెలాగున్న, విందు మాత్రం సిద్ధపరచబడింది. రాజు తన దాసులకు యిలాగు ఆజ్ఞాపించాడు: "పెండ్లి విందు సిద్ధముగా ఉన్నది గాని పిలువబడినవారు పాత్రులు కారు" (8 వ.). "యోగ్యతలేనివారనేది" దీని ఉద్దేశం కాదు. కాని ఆహ్వానాన్ని నిరాకరించడమంటే, వారు పాత్రులు కానట్టు తమ్మును తామే రుజువు చేసికొన్నారు (అపొ. 13:44–46). "వారు రావడానికి పాత్రులుకారని" NIV అంటుంది.

"గనుక [రాజు] రాజ మార్గములకు పోయి మీకు కనబడువారినందరిని పెండ్లి విందుకు పిలువుడని తన దాసులతో చెప్పెను" (9 వ.). "రాజు మార్గముల"ని తర్జుమా చేయబడిన – ప్రయోగం – ప్రజలు "సహజముగా కూడియున్న" చోట్లను సూచిస్తుంది.[17] రాత్రులుగాని పగలుగాని ప్రజలు కనబడే చోటు మీ ప్రాంతంలో ఎక్కడైనా ఉందా? ఈ ప్రయోగంలో గుప్తం చేయబడిన భావం అది. "అక్కడ మీకు కనబడు వారినందరిని

పెండ్లి విందుకు పిలువుడని తన దాసులకు చెప్పెను.” ఇది గ్రేట్ కమిషన్‌లాగా కన్పిస్తుంది కదూ! “–మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి” (మార్కు16:15).

వర్తమానికులు రాజు తమకు ఆజ్ఞాపించినట్టు చేశారు: “ఆ దాసులు రాజు మార్గములకు పోయి చెడ్డవారినేమి మంచివారినేమి తమకు కనబడిన వారినందరిని పోగుచేసిరి” (10ఎ వ.).[18] “చెడ్డవారినేమి” అంటే, దేవుని రాజ్యములో చెడ్డవారికి చోటున్నదని అర్థం కాదు. మంచిగాని, చెడ్డగాని – దేవుడు అందరియందు అక్కర కలిగియున్నాడని – ప్రతి ఒక్కరిని ఆయన ఆహ్వానిస్తున్నాడని దాని భావం. సువార్త అందరికి గత అధ్యాయంలో, తన దినములలో ఉన్న “చెడ్డవారు” “మతస్థులైన” వారికంటె ఎక్కువగా సత్యాన్ని అంగీకరించే మనస్సు గలవారైనట్టు ప్రభువు చూచించారు (మత్తయి 21:28–32).

కృపచేత రక్షణ అనే సిద్ధాంతము యిక్కడ గుప్తం చేయబడింది. “వీధులలో ఉన్నవారు” ఆహ్వానానికి తగిన ఏ పనియు చేసినవారు కారు. విందు శాలలోనికి వచ్చే హక్కును వారు సంపాదించుకోలేదు. అది కేవలం కృపవలన జరిగినదే (ఎఫెసీ. 2:8, 9 చూడు).

దాసులు ఆ చుట్టుపట్ల ప్రాంతాలను వెదకడం ముగించిన తరువాత, “విందుకు వచ్చిన వారితో ఆ పెండ్లిశాల నిండెను” (10బి వ.). కొందరు విందుకు రా నిరాకరించారు, మరికొందరు ఆయనను అవమానపరచారు గనుక రాజు విందును రద్దు చేయలేదు. ఆయన విందును జరిపించాడు, విందుశాలలో జనులు నింపబడ్డారు. దేవుని సంకల్పాన్ని ఆయన ఉద్దేశాలను జనులు చెడగొట్టలేరు.

**పాయింటు**

ఉపమానంలోని మొదటి భాగం నుండి మనం ఎక్కువ నేర్చుకోగలం, కాని ప్రత్యేకించి దీన్ని నేర్చుకుందాం: ఆహ్వానం మనకందరికి వస్తుంది, అయితే దాన్ని అంగీకరించడానికి గాని, నిరాకరించడానికి గాని మనకు హక్కుంది. అయినా, మనం ఆహ్వానాన్ని నిరాకరించినట్టయితే, రాజును మనం బహుగా దుఃఖపెట్టినవారమౌతాం.

14వ వచనాన్ని వీక్షించు: “కాగా పిలువబడినవారు అనేకులు ఏర్పరచబడినవారు కొందరే” “అనేకులు” అనేది “అందరిని సూచిస్తుంది”:[19] సువార్త ద్వారా అందరు పిలువబడ్డారు (2 థెస్స. 2:14). విషాదకరరంగా, కొందరు మాత్రమే “ఏర్పరచబడ్డారు.” ఈ సందర్భంలో, “ఏర్పరచబడినవారు” అంటే, విందును ఆరగించ అనుమతి పొందిన వారు. లోనికి రానిచ్చేది లేనిది అనే విషయం రాజు ఏక పక్ష నిర్ణయం చేశాడా? లేదు. “ఏర్పరచబడినవారిలో” ఉండాలో లేదో నిర్ణయించుకునే స్వాతంత్ర్యం పిలువబడిన ప్రతి వ్యక్తికుంది–రాజు ఆహ్వానాన్ని అంగీకరించవచ్చు – నిరాకరించవచ్చు.

నీవు క్రైస్తవుడవు కావాలని దేవుడు కోరుతున్నాడు. తన కుమారుని “వివాహపు విందుకు” రమ్మని వ్యక్తిగత ఆహ్వానాన్ని ఆయన నీకు యిచ్చాడు. ప్రభువు యిలా అన్నారు; “ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతును” (మత్తయి 11:28). తిరిగి ఆయన యిలా అన్నారు,

“ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపు తీసినయెడల, నేను అతనియొద్దకు వచ్చి అతనితో నేనును, నాతో కూడా అతడును భోజనము చేయుదుము” (ప్రకటన 3:20). పౌలు యిలా రాశాడు: “ఇదిగో ఇప్పుడే మిక్కిలి అనుకూలమైన సమయము, ఇదిగో ఇదే రక్షణ దినము” (2 కొరింథీ. 6:2బి). “**ఆత్మయు** పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను; దప్పి గొనిన వానిని రానిమ్ము; …” (ప్రకటన 22:17). ఎలాగైనా, కడకు, కృపగల ప్రభువు యొక్క ఆహ్వానాన్ని నీవు అంగీకరించవచ్చు, నిరాకరించనూ వచ్చు.

## అది బాధ్యతతో కూడిన ఆహ్వానమైయుంది
## (11-14 వచనాలు)

**ఉపమానం**

మనం యింకా ముగించలేదు. ఈ ఉపమానంలో యింకా రెండవ భాగం ఉంది. విందుశాల నిండిన తరువాత, “రాజు కూర్చున్నవారిని చూడ లోపలికి వచ్చి” (11ఎ వ.). అక్షరార్థంగా, “భోజనానికి కూర్చున్నవారిని చూడవచ్చాడు.” భోజనపు బల్లల వద్ద జనులు, గొప్ప విందును ఆరగించబోతున్నారు.

రాజు జనులలో గుండా వెళ్లుతూ, “అక్కడ పెండ్లి వస్త్రములేని ఒకని చూచాడు” (11బి వ.). ఆలాటి గొప్ప సందర్భంలో తగిన వస్త్రధారణ[20] లేకుండ అతిథి రావడం విందు పెట్టేవానికి అవమానం.

> ప్రపంచ యుద్ధం II అంతమందు, బ్రిటిష్ దేశపు ప్రధానియైన విన్‌స్టన్ చార్చిల్ సందర్శించినప్పుడు అతని గౌరవార్థం రష్యాదేశపు అధిపతి గొప్ప విందు చేశాడు. రష్యనులు వారి పద్ధతి ప్రకారమైన బెస్టు డ్రసులో వచ్చారు. కాని వారి గౌరవనీయుడైన అతిథి అలా రాలేదు. లండన్‌లో జర్మన్ వి – బాంబ్ దాటిలో అరిగిపోయిన ప్రఖ్యాతి గాంచిన ఓవర్ఆల్ జిప్పర్ చర్చిల్ వేసికొని వచ్చాడు. రష్యనులు అభినందించే పూర్వకాలపు జ్ఞాపకాన్ని యిస్తుందని అతడు తలంచాడు. వారు ఆలాగు చేయ లేదు. వారి ప్రధానమైన గౌరవనీయుడైన అతిథి తన బెస్టు దుస్తులతో వారి విందుకు తగినట్టురాలేదని వారు అవమానపరచబడి, హీనపరచబడినట్టు భావించారు.[21]

రెండవ ఉదాహరణ జ్ఞాపకం వస్తుంది: బహు ఖరీదైన పెండ్లి పట్టు చీరను తండ్రి కొనియుండగా, బహు సాధారణమైన చుడిదర్‌లో ఒక యువతి పెండ్లికి దిగితే ఎలాగుంటుంది? తండ్రి గాయపరచబడతాడని నీవు అనుకుంటున్నావా? నీవు తగిన ఉదాహరణలను ఆలోచింపవచ్చు.

ఉపమానంలోని వ్యక్తి ఎందుకు పెండ్లి వస్త్రము ధరించవలసిందో తర్కం రేగింది. “వీధులలో ఉన్నవారిని సహా రాజు తన అతిథులనుగా పిలిచినప్పుడు, పెండ్లి వస్త్రం కావాలని ఎందుకు కోరవలసి వచ్చింది?” అని కొందరు ఆక్షేపించవచ్చు. దీనికి బదులుగా,

ప్రవేశ ద్వారం దగ్గర ఒక రకమైన తెల్లని వస్త్రము ప్రవేశించే ప్రతివారికి ఆ కాలపు నాగరికతలలో యివ్వబడుతుందని చెప్పబడింది.[22] నేడు కూడా, మా ప్రాంతంలో, వివాహపు విందులో, పెండ్లి కుమార్తె తరుపువారు పద్ధతి ప్రకారమైన దుస్తులు (పెండ్లి సమయంలో పెండ్లికుమార్తెతో ముందు నిలిచే వారికి) యిస్తారు. ఆ దినాల్లో, పాలస్తీనాలో, అలాటిదేదైనా ఉండియున్నట్టయితే, ఆలాటి దుస్తులు వేసికోకుండ విందు ఏర్పరచినవానిని అతిథి అవమానపరచియుంటాడు. వారు యింటికి వెళ్లి శుద్ధిగా సిద్ధపడే సమయాన్ని రాజు యిచ్చాడని కొందరన్నారు. అదే వాస్తవమైతే, ఆ మనుష్యుడు తనకు కలిగియున్న శ్రేష్ఠమైన దాన్ని ధరించవలసిందిగా ఎదురు చూస్తారు.

వివరాలు తెలిసికొనడం మనకు అంత ప్రాముఖ్యం కాదు. ఇంతకు విషయమేమంటే, ఏదో ఒక విధంగా, ఆ మనుష్యుడు వివాహపు విందుకు సిద్ధపడి యుండవలసినవాడైనా, తాను సిద్ధపడలేదు. తాను నిరుత్తరుడై నిలిచినట్టు తరువాత వచనం అంది. అంటే, తాను ఏమి చేయవలెనో ఎరిగియు చేయలేదని తేలిపోతుంది.

ఆ మనుష్యుడు తగినట్టు వస్త్రాలు ధరించుకోలేదనే తీర్మానం చేసింది – రాజు – దేవుడు మన యెడల ఆలాటి తీర్మానం చేయువాడైయుంటాడు. సరిగా “వస్త్రములు” ధరించు కున్నట్టు మనం మాట్లాడినప్పుడు, అంతరంగ సంబంధమైనవేగాని బాహ్యసంబంధమైన వస్త్రాలు కాదు.[23] ఆలాటి విషయాలలో తీర్మానించడానికి నేను యోగ్యుడను కాను. ఆత్మసంబంధంగా సరిగా వస్త్రాలు ధరింపని వారిని కూడా ధరించినట్టు నేను తలంచవచ్చు లేదా సరిగా ధరించిన వారిని ధరించలేదని తలంచవచ్చు (1 సమూ. 16:7 చూడు). మనలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతమైన వర్తింపు చేసికోవలసిన వారమైయున్నాం: దేవునికి మాత్రమే మన హృదయాలు తెలుసు (అపో. 15:8). “నా హృదయములోనికి తేరిచూచినప్పుడు దేవునికి ఏమి కన్పిస్తుంది లేక ఆయన ఏమి చూస్తున్నాడు?”

సరిగా వస్త్రములు ధరించలేదన్నట్టు రాజు కనుగొనినప్పుడు, “స్నేహితుడా,[24] పెండ్లి వస్త్రము లేక ఇక్కడికేలాగు వచ్చితివి?” అని అతని నడిగాడు (మత్తయి 22:12ఎ). వివరణ కొరకు రాజు అతని అడిగాడు. అంగీకారమైన హేతువు ఏదైనా ఉన్నట్టయితే, అతడు క్షమింపబడతాడని అందులో గుప్తమైయుంది. ఏదియెలాగున్నా, “వాడు మౌనియై యుండెను” (12బి వ.). “మౌనియైయుండెను” అనే దానికి గ్రీకు పదం “చిక్కము పెట్టబడెను” లేక “నోరు కట్టివేయబడెను” అని అర్థమిస్తుంది.

అప్పుడు రాజు తన “పరిచారకుల”తో మాట్లాడాడు(13 వ.). వీరు ఆహ్వానాన్ని అందించిన దాసులు కారు. రాజు యింటిలోని కూలివారు[25] “పరిచారము చేయు సేవకులు” అని Richard Trench వీరిని పిలిచాడు.[26] వీరు దేవుని దూతలలోని ప్రతినిధులు. “వారాయన రాజ్యములోనుండి ఆటంకములగు సకలమైన వాటిని దుర్నీతి పరులను సమకూర్చి అగ్నిగుండములో పడవేయుదురు” (మత్తయి 13:41; మత్తయి 13:49; లూకా 19:24).

“అంతట రాజు – వీని కాళ్లు చేతులు కట్టి వెలుపటి చీకటిలోనికి త్రోసివేయుడి; అక్కడ ఏడ్పును పండ్లు కొరుకుటయు ఉండునని పరిచారకులతో చెప్పెను” (మత్తయి 22:13బి). పెండ్లి విందు యొక్క ఉల్లాసపు వెలుగులోనుండి రాత్రి చీకటిలోనికి వీనిని

త్రోసివేయుడి.[27] "ఇలాంటి అద్భుతమైన అవకాశాన్ని పోగొట్టుకున్నందుకు వాడిని పండ్లు కొరుకుతూ ఏడ్వనివ్వండి." నరకంలోని అగ్ని శిక్షకు గురియైనప్పుడు ఇటువంటి పదజాలాన్నే ఉపయోగిస్తారు (మత్తయి 8:12; 25:30).

**పాయింటు**

ఉపమానంలోని-ఉపమానంలోనుండి మనలో ప్రతి ఒక్కరు నేర్చుకోవలసిన పాఠమేమంటే, తొలిగా ప్రభువువారి ఆహ్వానాన్ని అంగీకరించడం చాలదు.[28] ప్రభువు వారి విందును అరగించడానికి గాను, మనలను విందుకు పిలిచిన ఆయనకు తగిన గౌరవం మనం చూపించవలసియుంటుంది.[29]

ప్రత్యేకించి, మనం ఆత్మసంబంధమైన వస్త్రాలను ధరించుకొనినవారమై యుండాలి. పౌలు ఎఫెసీ. 4:22-24లో ఉపయోగించి ప్రయోగాలను పోలి: "... మీ ప్రాచీన స్వభావమును వదులుకొని ... దేవుని పోలికగా సృజింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను" (కొలస్సీ. 3:10, 12, 14లను కూడా చూడు). గలతీయలోని క్రైస్తవులకు అపొస్తలుడు యిలా రాశాడు: "క్రీస్తు యేసునందు మీరందరు విశ్వాసమువలన దేవుని కుమారులైయున్నారు. క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీ. 3:26, 27; రోమా. 13:14 కూడా చూడు). ప్రకటన గ్రంథంలో, జయించిన దేవుని ప్రజలు "తెల్లని వస్త్రములు" ధరించారు, "అవి గొర్రెపిల్ల రక్తములో తెలుపు చేయబడినవి" ( ప్రకటన 7:9, 14; ప్రకటన 3:4, 5, 18; 6:11; 22:14లను చూడు). మనం క్రైస్తవులముగా మారినప్పుడు "తెల్లని వస్త్రములు" ధరించినవారమై యుంటాం, వాటిని మనం శుభ్రంగా ఉంచుకోవలసి యుంటుంది (యాకోబు 1:27 చూడు); నమ్మకమైన క్రైస్తవ జీవితము జీవించుట ద్వారా (ప్రకటన 2:10)ను, మనం పాపం చేసినప్పుడు ప్రభువు నొద్దకు మరల రావడం ద్వారాను (1 యోహాను 1:7, 9).

కృపద్వారా మనం రక్షింప బడినట్టు గతంలో ఆలోచించాం, కాని అది "చౌకబారు కృపకాదు"[30] పౌలు దినాల్లో కృపద్వారా రక్షణ అనే బోధ ఒకని తనకు యిష్టం వచ్చినట్టు జీవింప అనుమతిస్తుందని కొందరు బోధించారు. అందుకు అపొస్తలుడు యిలా బదులిచ్చాడు,

> ఆలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము? క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలోనుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతిపెట్టబడితిమి (రోమా. 6:1-4).

ముందుగనే గమనించినట్టు, క్రీస్తు ఈ మాటలతో ముగిస్తున్నారు: "కాగా పిలువ

బడినవారు అనేకులు, ఏర్పచబడినవారు కొందరే" (మత్తయి 22:14). ఐగుప్తులోనుండి పిలువబడినవారు అనేకులు గాని వాగ్దాన భూమిలో ప్రవేశించినవారు [ప్రవేశించుటకు ఏర్పరచబడినవారు] కొందరే యనే ఒక సామెత యూదుల మధ్య ఉంది. ఉపమానంలో, పాయింటేమంటే, ఆహ్వానించబడినవారందరిలో, విందుశాలలో కొందరు మాత్రమే నిజంగా ప్రసాదించబడిన విందును ఆరగించినవారైయున్నారు.

## ముగింపు

మనకెంతో పరిచయమున్న ఆహ్వానగీతం ఇలా అంటుంది,

"అన్నీ సిద్ధంగా ఉన్నాయి," విందుకు రండి!
రమ్ము, ఇప్పుడు బల్లను పరచారు;
ఓ అలసట పొందినవాడా, రమ్ము,
కడుపు నిండుగా నీకు దర్జాయైన విందు దొరుకుతుంది.[31]

నీవు దేవుని ఆత్మసంబంధమైన విందును ఆరగించడానికి గాను క్రీస్తు సిలువ మరణం అనుభవించవలసి వచ్చింది. రాజు యొక్క ఆహ్వానాన్ని తేలికగా తీసికొని ఆయనను అవమానించకు. నీ ఆత్మ అపాయంలో ఉంది. ఈనాడైనా "అవును" అని చెప్పు.

## నోట్సు

"రాజాహ్వానం" అనేది దీనికి మరియొక పేరుగా ఉండవచ్చు.

---

సూచనలు


[1]నీ శ్రోతలకు పరిచయమైనవారి ఆహ్వానాన్ని ఉపయోగించండి. [2]"ఒకటి కొంటే రెండు ఉచితం" అనే వ్యాపారపు ప్రయోగం ఉంది. ఈ ఉపమానంలో "ఒకదాని కరీదుకు" రెండు ఉపమానాలున్నాయి. [3]KJVలో "వివాహము" అని ఉంది. "వివాహపు విందును" గూర్చి లేఖనం మాట్లాడుతుంది. [4]KJVలో "దాసులు" అని ఉంది, గ్రీకులో "బానిసలు" అని ఉంది. [5]వివాహపు అలంకారం గూర్చి యెషయా 61:10; 62:5; హోషేయ 2:19; విందు అలంకారం యెషయా 25:6; 65:13; (లూకా 14:15 కూడా చూడు). [6]వివాహమునకు గురుతు – మత్తయి 9:15; యోహాను 3:29; విందు గుర్తు–మత్తయి 8:11, 12; లూకా 22:30. [7]యూదుల వివాహానికి రెండు అంచెలు: ఒకటి ప్రధానం, రెండు వివాహం. క్రొత్త నిబంధనలో క్రీస్తుతో సంఘమునకు గల సంబంధంలో రెండును జతచేయబడ్డాయి. 2 కొరింథీ. 11:2 ప్రధానం గూర్చి మాట్లాడుతుండగా, ఎఫెసీ. 5 పెండ్లి కుమార్తెను గూర్చి మాట్లాడుతుంది. [8]"పార్టీ యింతకు ముందే ప్రారంభమయ్యిందని" ఒక రచయిత అనుకున్నాడు! [9]క్రైస్తవ జీవితాన్ని సమాధి కార్యక్రమానికి ఏ ఉపమానం పోల్చి చెప్పలేదు. [10]పిలాతు అనుచరుడు అని చెప్పబడిన పుబిలియస్ లెన్‌టూలస్ రాసిన ఉత్తరమై యుండవచ్చు అని అంటారు. ఈ వివరణ Neil R. Lightfoot, *The Parable of Jesus*, Part 2 (Austin, Tex.: R. B. Sweet Co., 1965), 12.

[11]నవ్వనివారితో ఎవరూ ఉండ యిష్టపడరు, అయితే యేసుతో ఉండ జనులు ఇష్టపడ్డారు. [12]Lightfoot, 12, తరువాత పేరాలో సమాచారం యిదే మూలం నుండి వచ్చింది. [13]రెండు విధములైన ఈ ఆహ్వానాన్ని ఎస్తేరు పుస్తకములో

చూడవచ్చు (ఎస్తేరు 5:8; 6:14). (తెలుగు వారి మధ్య యిది కామన్ – ఇందులో గుర్తించగలిగినంత విశేషం ఏమి లేదు). [14]ఈ ప్రసంగాన్ని వెంటాడే పాఠం ఆహ్వానించబడినవారు సామాన్యంగా యూదా "మతస్థులు," విశేషముగా యూదా మత నాయకులు. అలాటి కార్యక్రమానికి అధికారులు స్నేహితులు, ముఖ్యమైన వారిని ఆహ్వానిస్తారు. [15]William Barclay, *The Gospel of Matthew*, vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1975), 268. [16]ఆధునికమైన ఉదాహరణను ఉపయోగించు. [17]గ్రీకు బైబిలులో "మార్గాలు విడిపోవుట" అనే అర్థమిచ్చు ప్రయోగం చేయబడింది. [18]"మంచి, చెడుగు" అనేది "మతేతర" యూదులను, బహుశ అన్యులను కూడ సూచిస్తుంది. [19]"అనేకులు" (మత్తయి 20:28); "అందరు" (1 తిమోతి 2:6); అనేవాటి మధ్య సమస్య లేదు. [20]"వస్త్రము" ఏమైయుంటుందనే దానిపై పండితులు ఏకీభవించలేదు.

[21]Eldred Echols, *Discovering the Pearl of Great Price* (Fort Worth, Tex.: Sweet Publishing, 1992), 167. [22]Ibid, 171. [23]సరియైన వస్త్రధారణకు "వస్త్రము" అనే అలంకారాన్ని బైబిలు ఆత్మసంబంధంగా వాడింది. పాతనిబంధనలో యోబు 29:14; యెషయా 61:10; యెహెజ్కేలు 16:10; క్రొత్త నిబంధనలో సర్వాంగ కవచమును "ధరించుకొనుట" రోమా. 13:12; ఎఫెసీ. 6:11–17; 1 థెస్స. 5:8. [24]సువార్తలలో "ప్రేమ" అనే ఒక రకమైన పదం "స్నేహితుడు" అని తర్జుమా చేయబడింది. ఇక్కడ ఉపయోగించిన పదం ఆ పదం కాదు. ఈ పదం "కాంరేడ్" లేక "విజేత" అని తర్జుమా చేయవచ్చు. ఈ పదం క్రొత్త నిబంధనలో మత్తయి మాత్రమే ఉపయోగించాడు, ఈ పదములో ఏమి ఇమడ్చబడిందో దానికి వ్యతిరేకమైన భావాన్ని ఎప్పుడు తెలుపుతుంది (మత్తయి 20:13; 26:50). [25]Doulos అనే గ్రీకు పదానికి "బానిస." ఇక్కడ ఉపయోగింపబడిన గ్రీకు పదం diakonos. [26]Richard C. Trench, *Notes on the Parables of Our Lord* (Westwood, N.J.: Fleming H. Revell Co., 1953), 243. [27]లూకా 16:26 చూడు. [28]విశ్వాసము విధేయతతో దీన్ని మనం చేస్తాం. [29]నమ్మకమైన క్రైస్తవ జీవితం జీవించడం వలన మనం దీన్ని చేస్తాం. [30]"చౌకబారు కృప" అనేది Dietrich Bonhoeffer (1906-45), జర్మన్ వేదాంతికి అన్వయించి ఉంటుంది.

[31]Charlotte G. Homer, "Come to the Feast," *Songs of the Church,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1977).




**యెరూషలేము పట్టణము**